తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## రేపు సాయంత్రం సిఎం చంద్రబాబు తిరుమలకు

### -5న ఉదయం పలు ప్రారంభోత్సవాలు



తిరుమల, అక్టోబర్ 2(ప్రభాతవార్తప్రతినిధి:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు శుక్రవారం సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. ఇష్టదైవం తిరుమలేశుని బ్రహ్మోత్స వాలకు పట్టువస్త్రాలు సమర్పించేందుకు ఆయన ఆనవాయితీగా వస్తారు. సాయంత్రం 5.20గంటలకు రేణి గుంట విమానాశ్రయం చేరుకుని రాత్రి 6.30గంటలకు తిరుమలకు వస్తారు. కొంతసమయం పద్మావతి విశ్రాంతి భవనంలో విశ్రాంతి తీసుకుని ఆ తరువాత రాత్రి 7.20గంటలకు బేడి ఆంజనేయాస్వామి ఆలయం వద్దకు వస్తారు. అక్కడ నుండి పట్టువస్త్రాలు తీసుకెళ్ళి స్వామివారికి సమర్పించి ,ఏడుకొండలవాడిని దర్శించుకుంటారు. రాత్రి 9గంటలకు విశ్రాంతి భవనం వస్తారు. 5వతేదీ శనివారం ఉదయం తిరుమలలో పాంచజన్యం,వకుళమాత విశ్రాంతి భవనాల్లో వంటశాలలను ప్రారంభిస్తారు. అనంతరం తిరుపతికి బయలుదేరి వెళతారు.

## ఉపముఖ్యమంత్రి పవన్

# ప్రాయశ్చిత్తదీక్ష విరమణ

### వారాహి డిక్లరేషన్‌కు శ్రీవారిపాదాలచెంత పూజలు

### ఆద్యంతం భక్తిభావంతో ఆలయంలోపల కుమార్తెలతో పవన్





తిరుమల, అక్టోబర్ 2(ప్రభాతవార్తప్రతినిధి:

ఉపముఖ్యమంత్రి,జనసేనాని పవన్‌కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చితదీక్ష బుధవారం ఉదయం తిరుమలేశుని ఆలయంలో విరమించారు. ఇద్దరు కుమార్తెలు ఆద్యకొణిదెల, పలీనా అంజలి కొణిదెలతో కలసి ఆయన ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని ఉపముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా దర్శించుకున్నారు. ఆలయంలోపల ఆద్యంతం భక్తిభావంతోనే ఆయన కొంతసమయం మాత్రమే గడిపారు. అంతకుముందు ఉదయం ఆయన ఆలయ మహద్వారం నుండి లోపల ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, వసతికల్పన విభాగండిప్యూటీ ఈఓ భాస్కర్, వింగ్ వివిస్ఓ ఎస్టీవిరామ్‌కుమార్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలను పవన్‌కల్యాణ్‌కు అందజేశారు. వారివెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎంఎల్‌సి హరిప్రసాద్, రైల్వేకోడూరు ఎంఎల్ఎ శ్రీధర్, జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ హరిప్రసాద్ ఉన్నారు. సనాతన ధర్మపరిరక్షణకోసం తనవంతు కృషి చేస్తానని చెప్పిన ఉపముఖ్యమంత్రి వపన్‌కల్యాణ్ ఆ బాధ్యతలను భుజాలకెత్తుకున్నారు. ఇప్పుడు దీనికి సంబంధించి వారాహిడిక్లరేషన్ బుక్‌ను శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేయించారు. ఆయన చిన్నకుమార్తె పలీనా అంజలి కొణిదెల అన్యమతస్థురాలు కావడం,అదే సంప్రదాయాల ప్రకారం పెరగడంతో టిటిడి అధికారులు ఆమె నుండి హిందూ మతంపై విశ్వాసం, శ్రీవారిపైనమ్మకం ఉందని డిక్లరేషన్‌ను తీసుకున్నారు.

**అన్నప్రసాదం స్వీకరణ**

ప్రాయశ్చిత్తదీక్ష విరమించిన పవన్ కుమార్తెలతో కలసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదం స్వీకరించారు. భక్తులకు వడ్డిస్తున్న అన్నప్రసాదాలను ఆయన పరిశీలించారు. పవన్‌కల్యాణ్ పర్యటనలో మీడియాను టిటిడి దూరంగా ఉంచింది. తిరుమల ఆలయం వెలుపల భక్తులకు పవన్ అభివాదం చేశారు.

# దేవుని బ్రహ్మోత్సవాలకు నాంది

### -నేడు అంకురార్పణ -రేపటి నుంచి వాహనసేవలు ఆరంభం





ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

సాక్షాత్తు బ్రహ్మదేవుడు జరిపించిన ఉత్స వాలైన బ్రహ్మోత్స వాలకు గురువారం రాత్రి అంకురార్పణతో తొలిఘట్టంతో ఆరంభం కానున్నాయి. ఏడుకొండలదేవుడికి తొమ్మిదిరోజులు భక్తిశ్రద్ధలతో, వైఖానస ఆగమోక్తంగా నిర్వహిస్తారు.04వతేదీ శుక్రవారం రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహన సేవతో మొదలై చివరగా అక్టోబర్ 12వతేదీ ఉదయం చక్రస్నానంతో ఉత్స వాలు ముగుస్తాయి. ఆలయ మాఢవీధుల్లో వాహన సేవలు నిర్వహిస్తుండటంతో బాటు దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు తిరుమలకు చేరుకోనున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢవీధుల్లో ఉండే భక్తులకు గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాలు, మజ్జిగ,వైద్యసేవలు అన్నీ అందుబాటులో ఉంచారు. గురువారం (నేటి)సాయంత్రం జరిగే అంకురార్పణతో మొదలవుతున్నాయి. సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సే నులు ఆలయానికి నైరుతిమూలలో వున్న వసంతమండపానికి ఛత్రచామర మంగళవాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమనున్న సేకరించి మృత్స ంగ్రహణంచేస్తారు. ప్రదక్షిణగా ఆలయంలోనికి చేరుకుంటారు. నవధాన్యాలతో అంకురార్పణం జరుగుతుంది. ఇందుకోసం టిటిడి అటవీశాఖ అధికారులు, సిబ్బంది శేషాచలం అడవుల్లోంచి దర్బదాడు,దర్బచాపను అత్యంత భక్తిశ్రద్ధలతో సేకరించి తిరుమల ఆలయానికి చేర్చారు.

**-రేపు ధ్వజారోహణం:**

వైఖానస ఆగమశాస్త్రంగా గరుడకేతన ప్రతిష్ట, కంకణధారణ, శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి సమక్షంలో ఆలయ అర్చకులు, జీయ్యంగార్లు,వేదపండితులు వేదమంత్రోచ్చరణల మధ్య మంగళవాయిద్యాలు మోగుతుండగా బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేస్తారు.

**తొలివాహనం "పెద్దశేషవాహనం":**

బ్రహ్మోత్స వాల్లో మొదటిరోజు శుక్రవారం రాత్రి తొలివాహనంగా ఏడుతలల శేషునిపై ఉభయనాంచారులతో కలసి విహరించనున్నారు. స్వామికి క్షీరసాగరంలో ,పరమపదంలో శయనమందిరంగా ,పడకగా, ఆసనంగా ,పాదుకలుగా, వస్త్రంగా ,గొడుగుగా ఆయా అవసరాలకు తగినట్లు రూపాంతరం చెంది కైంకర్యం చేసే మూర్తి. విశేష జ్ఞాన బలముకలిగినవాడు. ఈ శేషవాహనం దాస్యభక్తికి నిదర్శనం,

## ప్రతి ఒక్కరూ గాంధీజీ స్మరించుకుంటూ

# గాంధీ జయంతిని జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త

సత్యాగ్రహమే ఆయుధంగా తెల్లదొరలతో అలుపెరగని పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మహాత్మా గాంధీజీని ప్రతి ఒక్కరు స్మరించుకుంటూ గాంధీ జయంతిని జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత కీలకమైన నేత అని, ,గాంధీ అహింసా, సత్యాగ్రహం అనే సిద్ధాంతాలను తన జీవితమంతా అనుసరించారని తెలిపారు. గాంధీ ఎల్లప్పుడూ హింసకు వ్యతిరేకంగా ఉన్నారని, ఆయన ప్రతి పరిస్థితిలో కూడా శాంతియుత మార్గాలనే అనుసరించేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ పెంచల కిషోర్, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: కలెక్టర్**



**తిరుపతి రూరల్ :** తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణాద్రి హాస్పిటల్ రోడ్డు మార్గంలో గాంధీజీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2న మహాత్మ గాంధి జయంతి, స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిసరాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ పరిసరాలలో ఉన్న చెత్తను 30సంవత్స రాలుగా డంప్ చేయడం వల్ల పెద్ద డంప్ యార్డుగా తయారైందని, దీని వల్ల మలేరియా డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి రకరకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.

## సిఎం పర్యటనకు అడ్వాన్స్డ్ సెక్యూరిటీ లైజన్ నిర్వహణ

### జిల్లా ఎస్పి సుబ్బరాయుడు



తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త

శ్రీవారి బ్రహోత్స వాలు నేపథ్యంలో ఈ నెల 4వ తేది సిఎం చంద్రబాబు నాయుడు పర్యటన నిమిత్తం తిరుపతి రేణిగుంట విమానాశ్రయంలో ఇంటలిజెన్స్ అధికారులు, తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు, కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్, డిఆర్ఓ విమా నాశ్రయ అదికారులు, ఇతర శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. తిరుపతి రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుమల వరకు ముఖ్యమంత్రి పర్యటించు ప్రాంతాలను పరిశీలించారు. తిరుమల టిడిడి ఉన్నతాధికారులు కలిసి తిరుమల నందు పర్యటించు ప్రదేశాలలో క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి తిరుమలకు విచ్చేయు సందర్భంగా రేణిగుంట విమానాశ్రాయం నుండి తిరుమల వరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని, అలాగే అప్ ఘాట్, డౌన్ ఘాట్ నందు కూడా స్పెషల్ పోలీస్ టీంలచే క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సిఎం సెక్యూరిటీ అధికారులతో, జిల్లా ఉన్నతాధికారులతో జిల్లా ఎస్పి సుబ్బరాయుడు అడ్వాన్స్డ్ సెక్యూరిటీ లైజన్‌ను నిర్వహించారు.

# స్వచ్ఛ చిత్తూరుకు కంకణం

### - పౌరుల భాగస్వామ్యంతోనే సంపూర్ణ పారిశుధ్యం

### గాంధీకి కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌లు నివాళి



చిత్తూరు, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

స్వచ్ఛ చిత్తూరు నగర రూపకల్పనకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకుని ముందడుగు వేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా హీ సేవ-2024లో భాగంగా బుధవారం చిత్తూరు గాంధీ విగ్రహ కూడలిలోని మహాత్మాగాంధీ విగ్రహానికి కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, మేయర్ అముదలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు మాట్లాడుతూ పౌరుల భాగస్వామ్యంతోనే సంపూర్ణ పారిశుధ్యం సాధ్యమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రెండు వారాల పాటు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా అంతటా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించామని, ఈ కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంల్లో భాగంగా చిత్తూరు నగర పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛ చిత్తూరు నిర్మాణానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సిఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పారిశుధ్య కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పిస్తూ నగరపాలక సంస్థ ఉద్యోగులు మానవహారం నిర్వహించారు. స్వచ్ఛతా మీ సేవా స్ఫూర్తిని చాటుతూ సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, కమీషనర్ నరసింహప్రసాద్, అర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ మేయర్ కఠారి హేమలత, కార్పొరేటర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చెరువులో శవమై తేలిన చిన్నారి అస్పియ

### - విషాదంగా ముగిసిన కిడ్నాప్ ఉదంతం

పుంగనూరు, అక్టోబరు 2 ప్రభాతవార్త :

పట్టణానికి చెందిన ఉబేదుల్లా కాంపౌండు నుంచి నాలుగురోజుల క్రితం ఆదివారం రాత్రి ఇంటివద్ద ఆడుకుంటూ హఠాత్తుగా అదృశ్యమైన ఏడేళ్ళ అస్పియాఅంజుం బుధవారం ఉదయం సమ్మర్‌స్టోరేజిట్యాంకులో శవమై తేలింది. వివరాలిలా ఉన్నాయి. ఉబేదుల్లా కాంపౌండుకు చెందిన అమ్జాద్‌కుమార్తె అస్పియ ఆదివారం ఇంటికి దగ్గరలోనే ట్యూషన్‌కు వెళ్ళి ఇంటికి తిరిగివచ్చి, చుట్టుపక్కల పిల్లలతో ఆడుకుంటుండగా జాడ లేకపోయింది. ఈవిషయమై ఆదివారం రాత్రి కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్బిసిఐ భాస్కర్ ఆధ్వర్యంలో మూడు బృందాలు తీవ్రంగా వెదికినా జాడలేకపోవడంతో సమాచారాన్ని ఎస్పీకు అందచేశారు. దీంతో గంటల వ్యవధిలో ఎస్పీ మణికంఠ చందోళ్ ఆదేశాలమేరకు క్లూస్‌టీం,డాగ్‌టీం రంగంలోనికి దిగాయి. మొత్తం ఏడు బృందాలు బాలిక ఆచూకి కోసం తీవ్రంగా గాలించారు. గ్రామగ్రామానా జల్లెడపట్టారు.



బుధవారం ఉదయం బాలిక మృతదేహం నానాసాహెబ్‌పేటలోని సమ్మర్ స్టోరేజిట్యాంకులో శవమైతేలడంతో కుటుంబీకులు విషాదంలో మునిగిపోయారు. అప్పటివరకు తమ కుమార్తె కిడ్నాప్‌నకు గురై ఉంటుందని,భావించి ఆశతో ఎదురుచూసిన తల్లితం డ్రులకు ప్రజలకు విషాదమే మిగిలింది. అయితే,బాలిక మృతదేహానికి బుధవారం ఉదయం పోస్టుమార్టం నిర్వహించారు. ఇతర రిపోర్టుల కోసం కొంత సమయం అవసరమని ఎస్పీ మణికంఠచందోళ్ వివరించారు. బాలికను హత్య చేయడం వెనుక ఉన్న కోణాలను పోలీసులు తీవ్రంగా దర్యాప్తుచేస్తున్నారు. బాలిక తండ్రి ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిసు_న్న నేపథ్యంలో ఈహత్య జరిగి ఉండవచ్చని, ఆయన వద్ద వడ్డీకు డబ్బులు తీసుకున్న వారే ఈ ఘాతుకానికి పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. అధికవడ్డీల కోణంతో పాటూ బంధువులతో ప్రజలతో ఉన్న సంబంధవైషమ్యాలను కూడా పరిగణలోనికి తీసుకుని దర్యాప్తు సాగిసు_న్నామని పోలీసులు వర్గాలు పేర్కొన్నాయి.

# ట్రాన్స్‌ఫార్మర్ పైకి దూసుకెళ్లిన ద్విచక్ర వాహనం

### విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు విద్యార్థులకు గాయాలు

గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త



గూడూరు పట్టణం ఎస్‌కెఆర్ డిగ్రీ కళాశాల సమీపంలో ట్రాన్స్ఫర్మర్ పైకి ద్విచక్రవాహనం దూసుకెళ్లడంతో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు గాయాలైయ్యాయి. వివరాలిలా.. అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గానికి చెందిన విద్యార్థులు గూడూరు పాలిటెక్నిక్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న జస్వంత్ మంజునాథలు బైకుపై గూడూరు పట్టణంలోని వస్తున్న క్రమంలో అదుపుతప్పి విద్యుత్ ట్రాన్స్ఫరంని ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో విద్యార్థులు బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న రెండవ పట్టణ ఎస్ఐ సుబ్రమణ్యం రాజు సంఘటన స్థలనికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన విద్యార్థులను గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎలాంటి ప్రాణపాయం లేదని పోలీసులు తెలిపారు.

# మహాళయ అమావాస్యకు భక్తుల సందడి

శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి బుధవారం మహాళయ అమావాస్య సందర్భంగా రద్దీ విపరీతంగా పెరిగింది. ఎటు చూసినా భక్త జనమే అన్నట్లుమారింది.శాఖల మధ్య సమన్వయ లోపంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఓ వైపు ఎండలు దడపుట్టిస్తుండగా అంతంత మాత్రంగా పని చేస్తున్న ఎసిలతో భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. దాంతో రాహుకాల సమయంలో మండపాల్లో విద్యుత్ సరఫరా లేకపోవటంతో భక్తులు అసహనం వ్యక్తం చేసారు. సన్నిధివీధి అంతా జన మయంగామారింది. మహాళయ అమావాస్య సందర్భంగా తర్పణాలు వదలటానికి కదలి రావటంతో రద్దీ చోటు చేసుకుంది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిట కిట లాడింది. బుధవారం అధికారికంగా దేవస్థానం జారి చేసినసమాచారం మేరకు 25 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు 4వేలు దాటాయి.. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో తమిళనాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది.అలాగే విఐపిలతాకిడి కూడా అధికంగానే ఉంటుంది.ఆలయానికి వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనంలో రాజీ పడవద్దని ఆలయ ఇఓ చంద్రశేఖర్‌ఆజాద్ తన సిబ్బందికి సూచించారు. డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి పర్యవేక్షించారు.

# వైభవంగా ఆంజనేయస్వామి జెండా మహోత్సవం

గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

ఆంజనేయస్వామి జెండా మహోత్స వం గూడూరు పట్టణంలో విద్యుత్ దీపాలతో సుందరికరంగా మస్తాబు చేసారు. ప్రతి ఏటా విజయదశమి ముందు వచ్చే అమావాస్య గూడూరులో ఆంజనేయస్వామి జెండాలను ఊరేగించడం ఆనవాయితీ అందరికీ తెలిసిందే. అయితే బుధవారం పట్టణంలో సుమారుగా 22 ప్రాంతాల్లో జెండా ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. తూర్పు వీధి కరణాల వీధి, కోనేటి మిట్ట గమల్లపాలెం మిట్టపాలెం, నలజాలమ్మ వీధి మాలవ్య నగర్ అశోక్ నగర్ ఇందిరానగర్, నరసింగరావుపేట ప్రాంతాల్లో భారీ విద్యుత్ దీపాలతో వివిధ దేవుళ్ళు కటౌట్లను ఏర్పాటు చేయడం అందరిని ఆకట్టుకున్నాయి. ఈ జెండా పండుగ మైసూరు తరువాత గూడూరులో ఎక్కువ ప్రసిద్ధి గాంచింది. ఈ జెండా పండుగను తిలకించేందుకు తెలంగాణ ఆంధ్ర తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పాటు గూడూరులో పుట్టి పెరిగి విదేశాల్లో స్థిరపడిన వారు కూడా ఈ దసరా ఉత్స వాల్లో నియోజకవర్గంలో అన్ని గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. యువత వినోదం కోసం వీధుల్లో మహిషాసురమర్ధిని పార్వతి పరమేశ్వరుల విచిత్ర వేషధారణ రకరకాల దేవత మూర్తులు ప్రతిమలు కోలాటం పండరి భజన కేరళ వాయిద్యం డిజె తీన్మార్ చెక్క భజనలు చిన్నారుల నృత్య ప్రదర్శనలు పాట కచేరీలు చూపరులను ఆంజనేయస్వామి జెండా ఉత్స వాలు పోటాపోటీగా పార్టీలకు,



మతాలకు అతీతంగా బంధువులు స్నేహితులతో ఉత్సా హంగా జరుపుకోవడం జరిగింది. అదే విధంగా ఆర్టీసి బస్టాండ్ వద్ద గ్రాండ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం గూడూరు గ్రామ దేవత తాళమ్మ గుడి వద్ద నుండి కలిశాలను ఏర్పాటు చేసి ఊరేగింపుగా తీసుకొని వచ్చి జెండా వద్ద ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అక్కడ హోమాలు నిర్వహించిన తర్వాత ఆంజనేయ స్వామి సంజీవిని పర్వతం ఎత్తుకొని వస్తున్నట్లు చిత్రాన్ని గుడ్డపై ఏర్పాటు చేసి ప్రత్యేక పూల అలంకారం చేపట్టి అనంతరం ట్రాక్టర్లు ఏర్పాటు చేసి వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి జెండా ఉత్స వాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పివివి రమణ కుమార్, ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు భారీ పోలీస్ భద్రత నడుమ ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలోని ప్రధాన వీధులైన గమల్లపాలెం, కరణాల వీధి జాంధ్ర వీధి, తూర్పు వీధి, అరుంధతివాడ, బనేగసాపేట వాలా ఆనంతపురం, వాముల మిట్ట, సొసైటి, కటక రాజ వీధి, ఐసిసి రోడ్డు, రెండో పట్టణంలోని నరసింగరావు పేట, మాలవ్య నగర్, సిరామిక్ రోడ్, గాంధీ నగర తదితర ప్రాంతాల్లో ఆంజనేయస్వామి జెండా మహోత్స వాన్ని ప్రత్యేకంగా పూలతో అలంకరించి ఘనంగా ఊరేగింపు చేపట్టారు. ఈ జెండా మహోత్స వంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఉత్సవాలు



**తిరుపతి విద్య, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి రాయులు అధ్యక్షతన మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు అత్యంత ఘనం గా నిర్వహిం చారు. ఈ కార్యక్రమమునకు బి.జె.పి నాయకులు అజయ్ కుమార్ హాజరైయ్యారు. మొదటగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమూలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహిళలకు వస్త్ర దానం అన్నదానం చేసినారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సి.సి రాయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ 156వ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే కస్తూర్బాగాంధీ కేంద్ర ట్రస్ట్ తిరుపతి కేంద్రం ద్వారా దేశంలోని మొదటిగా గాంధీ అతి పెద్ద చిత్రపటానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించామని గత 20 సంవత్సరములుగా ట్రస్టు ద్వారా అనేక కార్యక్రమాలు పేదలకు మహిళలకు విద్యార్థులకు చేస్తున్నామని, ఈ ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరము కోటి రూపాయల వరకు సేవా కార్యక్రమంలో ఖర్చు చేస్తున్నామని అలాగే కోవిడ్ సమ యంలో వలస కార్మికులకు ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని భవిష్యత్తులో కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ద్వారా ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బి.జె.పి నాయకులు శరత్ కుమార్, సుబ్బు యాదవ్, ట్రస్ట్ డైరెక్టర్ శ్రీదేవి, బండి మధుసూదన్‌రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యంరెడ్డి, ఉమాపతి, కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజయంతి వేడుకలు

**విజయపురం, అక్టోబరు 2 ప్రభాతవార్త:** మండలంలో గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగింది. మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్, మండల పరిషత్‌కార్యాలయంలో ఏవో రమణప్రకాష్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని అన్ని పంచాయతీ కేంద్రాల్లో, సచివాలయాల్లో సర్పంచ్‌లు, టీడీపీ నాయకులు పలువురు గాంధీజీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు పన్నూరు విద్యార్థి ఎంపిక



**విజయపురం, అక్టోబరు 2 ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు మండలంలోని పన్నూరు ఉన్నత పాఠశాల విద్యార్థి సేబాస్టిన్ అండర్-17 విభాగంలో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకిరామరెడ్డి తెలిపారు. గంగవరం ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థుల నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారని, విద్యార్థిని ప్రోత్సహించిన పీడీ గుర్రప్పను విద్యార్థిని అభినందించారు.

## కృష్ణారెడ్డి మండపంలో దేవస్థానం సమగ్ర సమాచారం



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సమగ్ర సంస్కరణలకు ఆలయ ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ శ్రీకారం చుడుతున్నారు. బుధవారం ఆలయ ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ ఈ మండపాన్ని పరిశీలించారు. ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లును పరిశీలించారు. ఈ మండపాన్ని ఐదారు సంవత్సరాలుగా మూత వేసి పెట్టిన కృష్ణారెడ్డి మండపం సేవలను మళ్ళీ పునఃప్రారంభానికి ఆదేశించారు. గతంలో దేవస్థానం సమాచార కేంద్రం సర్కిల్ అనే పేరు ఉండేది. అయితే గత ఐదేళ్ళ పాటు బియ్యపు కృష్ణారెడ్డి మండపం అంటూ మూత వేసి పెట్టారు. ఈ మండపంలో ఉన్న సమాచార సామగ్రి అంతా తరలించారు. ఖాళీగా మూతవేసి బీగాలు తగిలించారు. ఎన్నికల తరువాత గెలిచిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఈ మండపంలో గతంలో నిర్వహిస్తున్న దేవస్థానం సేవలను పునఃప్రారంభించాలని ఆదేశించారు. ప్రస్తుత ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ బాధ్యతలు చేపట్టిన తరువాత పనుల్లో వేగం పెరిగింది. ఇక్కడ భక్తుల సౌకర్యార్థం లగేజి సెంటర్‌ను ఏర్పాటుతో పాటు భక్తుల వస్తువులు భద్రపరచుకొనుటకు లాకర్లు ఏర్పాటు చేస్తున్నారు. 76లాకర్లు వ్యక్తిగతంగా భద్రపరచుకొనుటకు ప్రత్యేక బీగాలు అందుబాటులో ,డెనేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసారు. 8గంటల చొప్పున ఉద్యోగులు అందుబాటులో ఉంటారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. నెట్ సదుపాయం కల్పించారు. ఇక్కడ దేవస్థానంకు సంబంధించిన సేవల వివరాల బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతేకాక ఈ మండపం ను ఇంకా ఎన్ని విధాల ఉపయోగించుకోవచ్చుననే అంశాన్ని ఇఓ ఆజాద్ పరిశీలించారు. ఇక్కడే సేవా టిక్కెట్లు, గదుల రిజర్వేషన్లు విక్రయించే అవకాశం కల్పించినా బాగుంటుందనే అభిప్రాయం ఉంది. ఆలయంలో అన్ని సేవలు కంప్యూటీకరణ చేసారు కాబట్టి కృష్ణారెడ్డి మండపాన్ని సెంట్రల్ రిసెప్షన్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమౌతుంది.

## ఇంటి ముందుకే పెన్షన్లు తెలుగుదేశంపార్టీ లక్ష్యం



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 2 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ఎంఎల్ఏ బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సూచనల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్ అధ్యక్షతన ఎన్టీఆర్‌భరోసా ఫించన్లు ఇంటివద్దకే పెన్షన్ కార్యక్రమాలను 19వ వార్డులో ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా విజయకుమార్‌నాయుడు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఒకేఒక వ్యక్తి సిఎం నారాచంద్రబాబునాయుడు ఒక్కరే అన్నారు. కార్యక్రమంలో గాదిపాకుల గోపినాధ్, భారత్‌గ్యాస్‌కృష్ణ, నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. బుధవారం నాటికి ఫించన్ల పంపిణీ పూర్తిస్థాయిలో పూర్తయింది.

## చెకుముకి పోటీల్లో ద స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**శ్రీకాళహస్తి అక్టోబర్ 2 ప్రభాతవార్త**జనవిజ్ఞానవేదిక ఆధ్వం ్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు'2024 పోటీ పరీక్షల్లో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి దస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల తెలిపారు. మండల స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న జి.చేతన(8వ తరగతి), ఎ.భవిత(9వ తరగతి), ఎస్.హాఫ్స(10వ తరగతి)లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. శాస్త్రీయ అధ్యయనం, ఆలోచన, ఆచరణ అనే అంశాలపై జరిగిన పోటీ పరీక్షల్లో తమపాఠశాల విద్యార్థులు సత్తా చాటడం అభినందనీయం అన్నరు. కార్యక్రమంలో హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయబృందం తదితరులు పాల్గొన్నారు.

## అంకాళమ్మ ఆలయం వద్ద అన్నదానం



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 2 ప్రభాతవార్త** పట్టణంలోని పివిరోడ్డులో వెలసి ఉన్న అంకాళమ్మ ఆలయం వద్ద గత మూడు సంవత్సరాలుగా మరాఠీపాళెం వాస్తవ్యులు యశ్వంత్‌రావు, బాలాజీరావు, సత్యనారాయణ రావు, గణేష్‌ల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈనెల సహాయ సహకరాలు అందించిన లోకేష్ యాదవ్, వెంకటనారాయణరావు, డాక్టర్ కృపానిధి, శివకుమార్‌రెడ్డి, క్రాంతికుమార్, ఉపేందర్‌రెడ్డి, రాఘవేంద్ర, గణేబాబు, దామోర బాలకృష్ణ, వినీత్‌రెడ్డి, నాగేష్, బాబ్జీరావు, వినోద్‌రావు, అశ్విని‌చైత్ర, అనూష, షర్మిళ, కృష్ణప్రియ, శ్రీరాం, అరుణ, భరత్, సాయిప్రదీప్, బాలాజీ, ఓంకార్, నాగేంద్రప్రసాద్, లీలామోహన్, దిలీప్‌మయూర, ప్రసన్న, రాజేశ్వరరావు, ప్రదీప్‌రావు, పరమేశ్వరరావు, శ్రావణ్‌కుమార్, దినకర్‌రెడ్డి, కార్తికేయన్, చేతిశర్మ, జయంత్‌సింగ్, ఆనంద, దీపాన్స్‌యాదవ్, నారాయణ, హరిహరకుమార్, శివప్రసాద్, వినోద్, కుమార్, సతీష్‌లకు మరాఠీపాళెం వాస్తవ్యులు పాల్గొన్నారు.

## గాంధీజీకి నివాళులు అర్పించిన బత్తెయ్యనాయుడు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎస్.బత్తెయ్యనా యుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బత్తెయ్యనాయుడు మాట్లాడుతూ గాంధీ కలలు కన్న సమాజాన్ని నిర్మించడంలో నెహ్రూ ప్రధానమంత్రిగా పునాదులు వేసిన దేశాన్ని ముందుకు నడిపించారన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం మహాత్మాగాంధీ నుంచి రాజీవ్‌గాంధీ వరకు వారిని విస్మరించిందని, కాంగ్రెస్‌పార్టీ మనుగడ లేకుండా చేయాలని ఈడిని, ఇన్‌కంట్యాక్స్ అనేక రకాలుగా ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలను విస్మరించి కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. వెంకటముని, గోపి, మోహన్, నాగూరయ్య, శివయ్య, బానమ్మ, వానమ్మ, చిరంజీవి, ఆర్ముగం, భాస్కర్ పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రికి నివాళులు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతులను పురస్కరించుకుని శ్రీకాళహస్తి నగరివీధిలోని గోపికృష్ణ టెక్స్ టైల్స్ వద్ద మహాత్మాగాంధీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీరి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుమారు వెయ్యిమంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. సభ్యులు వి.రమేష్‌బాబు, జి.రమేష్ బాబు, బి.మురళీకృష్ణ, సుధాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోవిందు, కుమార్, రమణ, చెంగల్రాయులు, మధు, బాలరాజు, ఆనంద్‌రెడ్డి, ఉదయకుమార్, షరీఫ్, కార్తీక్, చంద్ర పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

**తొట్టంబేడు, అక్టోబర్ 2 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వంలోనేఅభివృద్ధి సాధ్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మురళీనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ పనిచేసుకోవడానికి వీలుగా జాబ్‌కార్డులు, ఫించన్లు, రేషన్లుకార్డులు, ఆధార్‌కార్డులు, వీలైనంత త్వరలో ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సర్పంచ్‌బాలజీనాయుడు మాట్లాడుతూ పంటలకు ఉపయోగపడే పంట కాలువలు, వరవకాలువలు పనులను ఉపాధిహామీ పథకంలో చేపట్టాలని కోరారు. ఎంపిటిసి జనమాల కాంతమ్మ, సచివాలయ సిబ్బంది అన్నిశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పాకాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**పాకాల, అక్టోబర్ 2, ప్రభాతవార్త** పాకాల పంచాయితీలో గాంధీ జయంతి సందర్భంగా పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు, క్లాప్ మిత్రను పాకాల సర్పంచ్ కస్తూరి, ఈవో మోతిలాల్ ఆధ్వర్యంలో సన్మానించారు. పాకాల పెన్షన్ కార్యాలయంలో బుధవారం పాకాల ప్లాటినం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు తులసిరామన్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి 155వ గాంధీ జయంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎం. కుమారస్వామి నాయుడు, జయరామ్ నాయుడు, మునస్వామి నాయుడు, జివి ప్రసాద్, నారాయణ రావు, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం జాతిపిత స్వప్నం

సర్పంచ్ ముద్దికుప్పం రూప రామమూర్తి



**చంద్రగిరి, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ స్వప్నం గ్రామ స్వరాజ్య స్థాపన అని సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి అన్నా రు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ మెరుగైన మానవ సమాజం కోసం తారతమ్య అంతరాన్ని తొలగించడంలో గ్రామాల అభివృద్ధి కీలకమని అన్నారు. అనంతరం పంచాయతీ కార్మికులతో కలసి ఆమె రోడ్లను శుభ్రం చేశారు. పంచాయతీ ఈఓ మహేశ్వరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార వేదికలు గ్రామసభలు

నేషనల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి



**రామచంద్రాపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** గ్రామ సభలు సమస్యల పరిష్కార వేదికలని నేషనల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి, మోహన్‌వేలు అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని అనుప్పల్లి, నెత్తకుప్పం, గంగిరెడ్డి పల్లి గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎంజిఎన్ఆర్ఈజీఎస్‌లో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. కూలీలతో ముఖాముఖీ మాట్లాడారు. డ్వాక్రా సంఘాలకు అందుతున్న బ్యాంకు రుణాలు వాటి వినియోగంపై మహిళా సంఘ సభ్యులతో చర్చించారు. వారు మాట్లాడుతూ దేశంలోనే మన రాష్ట్రం ఉపాధిహామీ పనుల్లో అగ్ర గ్రామీగా నిలిచిందన్నారు. గ్రామ సభలలో అవసరమైన పనులను గుర్తించి ఆమోదిం చుకోవాలని మహిళా సంఘ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, ఏపిడి పద్మలత, ఈఓపిఆర్‌డి దేవిక, ఏరియా కోఆర్డినేటర్ వనజాక్షి, ఏపిఓ గురుమూర్తి, ఏపిఓ హంసవేణి, పంచాయతీ కార్యదర్శులు సురేష్, సంజీవి రెడ్డి, ఎఫ్ఏ పురుషోత్తం, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలసిన ఎక్సైజ్ సీఐ



**నగరి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ని ఎక్సైజ్ సీఐ కలిశారు. బదిలీపై వచ్చిన నగరి ఎక్సైజ్ సీఐ పి.టి.శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలసి శాలువ కప్పి సత్కరించారు. నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి చర్చించి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడా మద్యం, సారాయి అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సీఐని ఎమ్మెల్యే కోరారు.

## రెజ్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు రేణిగుట బాలికలు



**రేణిగుంట, అక్టోబరు 2 ప్రభాతవార్త:** రేణిగుంట బాలికల ప్లస్ 2 ఉన్నత పాఠశాల విద్యార్థినులు 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరంతా కృష్ణా జిల్లా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్టోబరు 3వ తేదీ నుంచి 5 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, 14 లోపు సంవత్సర పోటీల్లో 6 మంది, 19 సంవత్సరాల లోపు పోటీల్లో 3 పోటీల్లో పాల్గొనున్నారు. వీరందరికి జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ క్రీడా దుస్తులు అందజేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థినులను పాఠశాల ప్రధానాచార్యులు విష్ణువర్ధిని, ఫిజికల్ డైరెక్టర్ రేఖారాణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ , రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాలని దీవించారు.

## అహింసే ఆయుధంగా గాంధీజీ పోరాటం



**రేణిగుంట, అక్టోబరు 2 ప్రభాతవార్త:** రేణిగుంట మండలంలోజాతిపితమహాత్మాగాంధీజయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రేణిగుంట బజారు సెంటర్‌లోని మహాత్మగాంధీ విగ్రహానికి ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జూలియన్, రేణిగుంట సర్పంచ్ నాగేషం, పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆషా రాజు తదితరులు రైల్వేస్టేషన్ వద్ద ఉన్న కస్తూరిబా సమేత గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. రేణిగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.ఆర్.రావణన్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నేతలతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. స్థానిక రైల్వేపెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద రైల్వే విశ్రాంత ఉద్యోగులు జయంత్‌కుమార్, సర్పంచ్ నాగేషం, అసం తదితరులు గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం - ఎమ్మెల్యే



**వడమాలపేట, అక్టోబరు 2 ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రజల కనీస అవసరాలను తీర్చడంతో పాటు అభివృద్ధి పనులు చేయడమే లక్ష్యమని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం వడమాలపేట మండలం ఎస్‌బీఆర్ పురం పంచాయతీలోని అంబేద్కర్ కాలనీలో సర్పంచ్ మణిరాజు కుటుంబ సభ్యులు ఆర్.సుబ్బమ్మ, ఆర్.చంద్రశేఖర్‌రాజు జ్ఞాపకార్థం 8 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు ఆర్‌వో మినరల్ వాటర్ ప్లాంట్లను భానుప్రకాష్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో 14 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మణిరాజు, నాయకులు ధనంజయలునాయుడు, సుకుమార్, వెంకటయ్య, హేమావతి పాల్గొన్నారు.

## పుత్తూరులో మహాత్మగాంధీ జయంతి



**పుత్తూరురూరల్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** పుత్తూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మహాత్మగాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి చైర్మన్‌లు, సిబ్బంది నివాళులర్పించారు. కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ చైర్మన్‌లు హరి, శంకర్, జయప్రకాష్, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో గాంధీ జయంతి వేడుకలు



**తిరుపతి విద్య, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** గాంధీ జయంతిని పురస్కరించుకుని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని గాంధీ స్క్వేర్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ వీసీ ఆచార్య వి.ఉమా విద్యార్థినిలను ఉద్దేశిస్తూ గాంధీ సిద్ధాంతాలను మార్గదర్శకంగా తీసుకుని నైతికి విలువలు అనుసరిస్తూ, సమాజాభివృద్ధికి దోహదం చేయాలని తెలిపారు. స్వర్ణాంధ్ర అండ్ 2047 సాధనను ఉద్దేశిస్తూ నిర్వహించని పోటీ కార్యక్రమాలలోని విజేతలకు ధ్రువీకరణ పత్రాలను విద్యార్థినిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్స్ ఎఫైర్స్, డీన్ సోషల్ సైన్సెస్ మేనేజ్మెంట్, డీన్ సైన్సెస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్, పిఆర్ఓ రజినీ, ఉమెన్ స్టడీస్ విభాగం, కేంద్రము, ఇంజనీరింగ్ నర్సింగ్, ఆచార్యులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సభ్యులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తమిళనాడు పశు వైద్య వర్సిటీకి...



**తిరుపతి విద్య, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** తమిళనాడు పశు వైద్య విశ్వవిద్యాలయం తిరుపతికి చెందిన పశు వైద్య కళాశాలలో పనిచేస్తున్న అసోసియేట్ డీన్ డాక్టర్ పి జగపతి రామయ్య ను తమిళనాడు పశు వైద్య వర్సిటీ అకడమిక్ కౌన్సిల్ మెంబర్ గా నియమించినట్లు తమిళనాడు పశు వైద్య వర్సిటీ రిజిస్ట్రర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం సెప్టెంబర్ 30వ తారీకు నుంచి మూడు సంవత్సరాల క్రమంలో ఉంటుందని, ఈ మూడు సంవత్సరాల కాలంలో డాక్టర్ పి జగపతిరామయ్య తన విశేష అనుభవంతో బోధన పరిశోధన మరియు విస్తరణ వంటి అనేక అంశాలతో సూచనలు సలహాలు అందిస్తూ తమిళనాడు పశు వైద్య వర్సిటీ అభివృద్ధికి సహకరిస్తారని, ఇంతకు ముందు డాక్టర్ పి జగపతి రామయ్య వ్యవసాయ సలహా మండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మెంబర్ గాను వ్యవహరించారు. డాక్టర్ పి జగపతి రామయ్య ని తమిళనాడు పశు వైద్య వర్సిటీ అకాడమిక్ కౌన్సిల్ మెంబర్‌గా నియమించడం పట్ల శ్రీ వెంకటేశ్వర పశు వైద్య వర్సిటీ బోధనేతర సిబ్బంది, కళాశాలవిద్యార్థిని, విద్యార్థులు, విశ్వవిద్యాలయంఅధికారులుహర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## మండల పరిషత్‌కార్యాలయంలో పారిశుద్ధ్యం

**శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలను ఎంపిడిఓ పఠాన్ రఫీఖాన్ సారథ్యంలో సిబ్బంది పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం చివరి రోజు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ్యబాపూజీకి శ్రద్ధాంజలి ఘటించారు.

# తిరుపతి డివిజన్

## కేంద్రంలో బిజెపి పాలనపై



**తిరుపతి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తప్పుపడుతూ తిరుపతి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళకునల్లరిబ్బన్లు కట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. గాంధీజయంతి పురస్కరిం చుకుని బుధవారం ఉదయం తిరుపతిలో గాంధీవిగ్రహం వద్ద కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలగు రవంబాబు, నగర పార్టీ అధ్యక్షుడు గౌడపేం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏఐసిసి బిసి సెల్‌కోఆర్డినేటర్ కంభం పాటి మురళీకృష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజా, పిసిసి ఎస్సీ విభాగం మాజీ కన్వీనర్ బోయన నరేంద్రబాబు తదితరులు కలసి గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ జెండాలు చేతపట్టి నిరసన తెలియజేశారు. అంతకుముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐరాల లోకేశ్వర్‌రెడ్డి, పార్థసారధిరెడ్డి, చిరంజీవి, గోపిగౌడ్, నన్నేఖాన్, పవన్‌కుమార్, మురళిపాల్గొన్నారు.

## మహనీయుని స్మరణతోనే



**తిరుపతి, అక్టోబర్ 2ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించడంలో కృషి చేసిన మహనీయులలో జాతిపిత మహాత్మాగాంధీ శాంతి, అహింస సిద్ధాంతం అనుసరించారని బిజెపి నాయకులు తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఉదయం ఇక్కడి గాంధీవిగ్రహానికి బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కట్టమంచి చంద్రబాబు, సుధాకర్, వాసు, చిత్రపు హనుమంతరావు, కస్పా పద్మనాభం, కల్యాణి, విక్రమ్‌స్వామి తదితరులు పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు. దేశంకోసం మహాత్మాగాంధీ పోరాట పటిమ, ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.

## టిటిడి ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకోండి

-ఉపముఖ్యమంత్రి పవన్‌ను కలసిన చీర్లకిరణ్



**తిరుపతి, అక్టోబర్ 2ప్రభాతవార్త:** భక్తులకు ఇతోధికంగా సేవలందిస్తున్న టిటిడి ఉద్యోగుల సంక్షేమాన్ని పట్టించుకోవాలని, పలు రకాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిటిడి ఉద్యోగుల సంఘం నేత చీర్లకిరణ్ వినతిపత్రం అందజేశారు. బుధవారం ఉదయం తిరుమలలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాన్‌ను కలసి ఈ మేరకు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఈసందర్భంగా శ్రీవారిమెమోంటోను అందజేశారు.

## గాంధీజీ త్యాగం మరువలేనిది

-ఉప మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి



**తిరుపతిరూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్య కోసం గాంధీజీ చేసిన త్యాగం మరువలేనిదని తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ నేటి యువత గాంధీజీ ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యాలయంలో ఏఓ పిచ్చిరెడ్డి, టైపిస్టు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదిమూలంకు న్యాయం చేయండి

**కేవీబీ పురం, అక్టోబరు 2 ప్రభాతవార్త:** 2024 ఏప్రిల్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి జిల్లా సత్యవేడు ఎస్సీ రిజర్వు స్థానంలో ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన కోనేటి ఆదిమూలంకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం న్యాయం చేయాలని, అమల్లో ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని జేఏసీ రాష్ట్ర కన్వీనర్ సైమన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే మీద ఉన్న సస్పెన్షన్ ఎత్తి వేసి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని తెలిపారు. దళితఎమ్మెల్యేకున్యాయంజరగాలని, కుట్రదారులకుకఠినశిక్షపడాలనివారుప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## గాంధీ చిత్రపటానికి నివాళులు

**కేవీబీ పురం, అక్టోబరు 2 ప్రభాతవార్త:** గాంధీ జయంతి సందర్భంగా టిడిపి సీనియర్ నేత, తిమ్మసముద్రం సర్పంచ్ దొరబాబునాయుడు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేవీబీ పురం మండలం తిమ్మసముద్రంగ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని పంచాయతీ సెక్రటరీ అమ్ములు అధ్యక్షతన పారిశుధ్య కార్మికులకు సన్మానసభ ఏర్పాటు చేశారు. తెలుగుదేశం నాయకులు మాధవన్, వెంకటేష్, పారిశుధ్యకార్మికులు, సుబ్రహ్మణ్యం, చెంగల్రాయులు, చిన్నయ్యపాల్గొన్నారు.

## గాంధీజీకి ఘన నివాళులు



**సత్యవేడు, అక్టోబరు 2 ప్రభాతవార్త:** సత్యవేడు పంచాయతీ కార్యాలయంలో మహాత్మ గాంధీకి అధికారులు ఘన నివాళులర్పించారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ మంజుల రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్ తదితరులు పంచాయతీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా సత్యవేడు పట్టణం బీసీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంతంలో విస్తారంగా పెరిగిన పిచ్చి మొక్కలను సంబంధిత పారిశుధ్య కార్మికులు తొలగించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## 26న యూత్ కోసం తారకరామా స్టేడియంలో ఎంటర్టైన్మెంట్



**తిరుపతి హెల్త్, అక్టోబర్ 2, ప్రభాతవార్త**నిర్వాణి ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి 8.30 గంటల వరకు ప్రముఖ సినీ సింగర్ కార్తీక్, తమన్‌ల ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో బుధవారం మీడియా ముందు నిర్వాహకులు జయప్రకాశ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, మోహన్ నాగేంద్ర, సజిత్, జన కిరణ్ తదితరులతో కలిసి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి 600 నుండి 3500 వరకు గ్యాలరీని బట్టి టికెట్ వెలను నిర్ణయించామన్నారు. ఇప్పటికే టికెట్లు బుక్ అయిపోయాయని, టికెట్స్ లిమిటెడ్‌గా ఉన్నాయని ఆసక్తి గల వారు త్వరగా టికెట్లు బుక్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. గోవా, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర నగరాలకు వెళ్లి చూసే ఈ వినోదాత్మక కార్యక్రమాన్ని తిరుపతి ఎస్వీయూ తారకరామా స్టేడియంలో ప్రముఖ సినీ గాయకులు కార్తీక్ మ్యూజిక్ షోను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## నేటి నుండి శ్రీ దశ మహావిద్యా దివ్యోత్సవాలు



**తిరుపతి హెల్త్, అక్టోబర్ 2, ప్రభాతవార్త**విజయదశమిని పురస్కరించుకుని దసరా పండుగ సందర్భంగా స్థానిక రూరల్ రాయల చెరువు రోడ్డులో వెలసి వున్న శ్రీ శక్తిపీఠం నందు ఘనంగా శ్రీ దశ మహావిద్యా దివ్యోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు శక్తిపీఠం కోఆర్డినేటర్ సుధామయి, శ్రీ జ్యోతి, వాణిల పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ ఈనెల 3వ తేది నుంచి 12వ తేది వరకు ప్రతి రోజు 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అలాగే వారాహి అత్యంగిరా సహిత శక్తి కాళీదేవి హోమం, శ్రీమూర్తులకు సుహాసిని పూజలు ఉంటాయన్నారు. 9వ తేదీ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి, బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ హాజరై ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## టాస్క్‌ఫోర్స్‌లో గాంధీ జయంతి వేడుకలు



**తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త** తిరుపతి ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు, టాస్క్‌ఫోర్స్ ఎస్పి పి. శ్రీనివాస్ గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. దేశానికి గాంధీ చేసిన త్యాగాన్ని వీరు కొనియాడారు. ఇంకా ఏసిఎఫ్ శ్రీనివాస్, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ రఫీ, ఎఫ్ఆర్ఓలు మురళీకృష్ణ, ప్రేమ, ఆర్ఎస్ఐలు, సిబ్బంది అంజలి ఘటించారు.

## నారాయణ పాఠశాలలో ముందస్తు దసర వేడుకలు

**తిరుపతి విద్య, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**స్థానిక మంగళం లోని నారాయణ పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎ జి ఎం శ్రీనివాసులు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక మహిషాసురుడనే రాక్షసునీతో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున పదవరోజు ప్రజలంత సంతోషముతో పండగ జరుపుకుంటున్నారని, విద్యార్థులు 9 రకాల మహాశక్తుల అవతారాలతో, వేషధారణతో అందరినీ అలరించారని తెలిపారు. అనంతరం నృత్య ప్రదర్శనలతో చూపకులని అలరింప చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హంస వేణి, అకడమిక్ డీన్ వెంకటేష్, వైస్ ప్రిన్సిపాల్స్ పూజిత, భవ్య, ఏఓ ముని కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య కళాశాల విద్యార్థికి వేస్ట్ టు వండర్ లో బహుమతి



**తిరుపతి విద్య, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం వేస్ట్ టు వండర్ కార్యక్రమంలో తిరుపతి కళాశాల విద్యార్థుల సుధీర్ కు ప్రథమ బహుమతి లభించింది అని అసోసియేట్ డీన్ జగపతి రామయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రథమ బహుమతిగా పదివేల రూపాయలు క్యాష్ ప్రైజ్ ను సుధీర్ అందుకో వడం జరిగిందని, సుధీర్ తన అద్భుత నూపుణ్యంలో చెత్త మరియు పనికి రాని పేపర్లు, వస్తువులతో భారత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం బొమ్మను రూపొందించినందుకుగాను బహుమతిని అందుకోవడం వల్లన సుదీర్ ను కళాశాల డీన్ డాక్టర్ పి జగపతి రామయ్య తో పాటు యూనివర్సిటీ సిబ్బంది అభినందించారు.

